నేడు జిల్లా స్థాయి చెకుముకి పోటీలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలోని ఎంపిపి ఆదర్శ పాఠశాలలో ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా కార్యదర్శి ఏలేటి నానిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించామని తెలిపారు. ఆయా మండలాల్లో విజేతలుగా నిలిచిన వారంతా ఆదివారం ఉండూరులో జరిగే జిల్లా స్థాయి చెకుముకి టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారంతా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు పాఠశాలకు చేరుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

నెలనెలా రూ.1500 ఏదీ..?

-అమలు కాని 'ఆడబిడ్డ నిధి' పథకం
-18 నెలలైనా పట్టించుకోని సర్కార్
-ఎదురు చూస్తున్న మహిళలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గెలుపే లక్ష్యంగా కూటమి పెద్దలు సార్వత్రిక ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు అనేక హామీలను ఇచ్చారు. సూపర్ సిక్స్ పేరుతో ఆరు ప్రధాన హామీలను ప్రకటించారు. అందులో 'ఆడబిడ్డ నిధి' కూడా ఒక ప్రధాన హామీగా ఉంది. అయితే అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటినా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి సర్కారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇచ్చిన హామీలన్నింటిని 90 శాతం పూర్తి చేసామంటూ గొప్పలు చెబుతున్నప్పటికీ ఆచరణలో ఆరు ప్రధానమైన హామీలలో ఒకటైన 'ఆడబిడ్డ నిధి'ని మాత్రం పక్కన పెట్టారు. జిల్లాలో సుమారు 20.92 లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. వీరిలో 10.42 లక్షల మంది పురుషులు ఉండగా, 10.50 లక్షల మంది మహిళలున్నారు. పట్టణ ప్రాంతాల్లో 6.63 లక్షలు, రూరల్ ఏరియాలో 14.29 లక్షలు మంది జీవిస్తున్నారు.

ప్రతీ స్త్రీకి నెలకు రూ.1500

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 18 నుంచి 59 సంవత్సరాల లోపు మహిళలందరికీ ఆడబిడ్డ నిధి పథకం కింద ప్రతి నెలా రూ.1500 చొప్పున నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఊసెత్తని పరిస్థితి ఏర్పడింది. మహిళా సాధికారత కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామంటూ గొప్పలు చెబుతున్న చంద్రబాబు ఆడబిడ్డ నిధిని అమలు చేయాలన్న కనీస ఆలోచన రావడం లేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం తాంబూలాలు ఇచ్చాము తన్నుకు చావండి అన్న చందాన మార్చేసిందని విమర్శలు వినిపిస్తున్నాయి. బస్సుల సంఖ్యను, తగిన సిబ్బందిని నియమించకుండా ఉన్న బస్సులకే ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఈ పథకం అరకొరగానే అమలవుతున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆడబిడ్డ నిధి పథకాన్ని తక్షణమే అమలు చేసి 59 సంవత్సరాల లోపు మహిళందరికీ నెల నెలా రూ.1500 జమ చేయాలని పలువురు మహిళలు కోరుతున్నారు. 2011 లెక్కల ప్రకారం జిల్లాలో 10.50 లక్షల మంది మహిళలు ఉండగా వీరిలో 80 శాతం మంది 59 సంవత్సరాలు లోపు వారే ఉన్నారు. 18 నెలల కాలానికి ఒక్కో మహిళకు రూ.27 వేల వరకూ ప్రభుత్వం బాకీ ఉన్నట్లు అంటున్నారు. ఈ నేపథ్యంలో పలు వాగ్దానాలు చేసి ఎన్నికల్లో లబ్ధి పొందిన చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని పలువురు మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

సాయంతో భరోసా ఇవ్వాలి

కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఆర్థిక చేయూత ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఆడబిడ్డ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవాలి. స్వయం ఉపాధి కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. మహిళలకు ఆర్థిక సాయంతో భరోసా కల్పించాలి

-కోన జయశ్రీ, చిరుద్యోగి, కాకినాడ

ఆడ బిడ్డ నిధి ఎక్కడ..?

ఎన్నికల సమయంలో మహిళలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేస్తామంటూ వాగ్దానం చేశారు. నేటికీ అమలు చేయడం లేదు. తక్షణమే ఈ పథకాన్ని అమలు చేసి మహిళలను ఆదుకోవాలి.

-లలితాదేవి, పిఠాపురం, కౌన్సిలర్.

మహిళల పట్ల మోసం తగదు

ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ముఖ్యంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ అమలు చేసేస్తున్నామంటూ గొప్పలు చెబుతున్నారు. ఈ పథకాన్ని ఇప్పటికీ అమలు చేయడం లేదు.

-వర్ధనీడి సుజాత, మున్సిపల్ మాజీ చైర్మన్, పిఠాపురం

ఉపాధి పనులపై గ్రామ సభలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కరప ఉపాధి హామీ చట్టంలో పనులు కల్పించాలని సర్పంచ్ గోన అనూష అన్నారు. శనివారం మండలంలోని గొడ్డటిపాలెం పంచాయతీ కార్యాలయంలోఉపాధి హామీ చట్టంపై గ్రామ సభ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సుమారుగా 50 మందికి ఉపాధి హామీ చట్టంలో పనులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పనులు, జాబ్ కార్డుల నమోదు ప్రక్రియ, పథకం అమలు, ఇతర ఉపయోగకరమైన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆంజనేయులు, బ్రహ్మాజీ, నీటి సంఘం డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని కట్టమూరు గ్రామంలోఉపాధి హామీ చట్టంపై గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం అధ్యక్షతన జరిగిన ఈ సభలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. జాబ్ కార్డుదారులందరికి ఉపాధి చట్టంలో పని కల్పిస్తామని అన్నారు. నూతన జాబ్ కార్డుదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. కొత్తగా పామాయిల్ పండించే రైతులకు ఉపాధి చట్టంలో మొక్కల పంపిణీ, వాటి ఎదుగుదలకు సాయం అందిస్తామని అన్నారు. నిమ్మ, మామిడి, మునగ తోటలకు, గులాబీ తోటలకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ గ్రామ సభలో సానిపిని రామకృష్ణ, దవులూరి రాజేష్, తుమ్మలపల్లి దుర్గారావు, నంది ఉమామహేశ్వరి, ఉప్పటి బాలరాజు, సుందరపల్లి శివ నాగరాజు, భూవనాసి దొరబాబు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి చట్టంపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఒ రాజు మాట్లాడుతూ ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభల్లో కొత్తగా జాబ్ కార్డులు మంజూరు, కూలీలకు పనుల కల్పనపై చర్చించినట్లు తెలిపారు. ఆయా గ్రామ సభల్లో ఎంపిడిఒ సత్యరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాస్, ఎంఇఒ కెహెచ్.నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కేంద్ర కార్మిక సంఘాలు

లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ ధర్నా

-కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రతుల దహనం

ప్రజాశక్తి - కాకినాడ, రౌతులపూడి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. లేబర్ కోడ్‌లను అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రతులను దగ్ధం చేశాయి. శనివారం కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జరిగిన ఈ ధర్నాలో ఎపిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిక్కాల వెంకటరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి ఎపి అండ్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లూరి రాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఎఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ మాట్లాడారు. ప్రతి ఏడాది పెట్టుబడి దారుల సదస్సు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల ప్రస్తావన చేసే లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ 2015 నుంచి మానేసి తన వర్గ స్వభావాన్ని చాటుకుంటున్నారు. గతంలో 100 మంది పనిచేసే పరిశ్రమలు మూసివేతకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌ల్లో 300 మందిలోపు పనిచేసే పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండా లే ఆఫ్, క్లోజ్ చేసే వెసులుబాటు కల్పించిందన్నారు. కార్మికుల పోరాటాలను నిరుత్సాహపరిచేలా ఈ విధమైన నిర్ణయం తీసుకుందన్నారు. ప్రమాదాల సందర్భంగా ప్రిన్సిపల్ ఎంప్లాయర్ అయిన యజమాని పరిహారం చెల్లించే బాధ్యతను తీసివేసిందని, ఆన్ లైన్ యాప్‌లో పనిచేసే గిగ్ వర్కర్స్, కోటి మంది పనిచేసే ప్రభుత్వ స్కీం వర్కర్లను కార్మికుల నిర్వచనం నుంచి లేబర్ కోడ్ తొలగించాయని అన్నారు. అన్ని చట్టాలు అమలు చేస్తున్నట్లు యజమాని సొంత పూచీకత్తు ఇస్తే ఎటువంటి చెకింగ్ చేయకుండా చట్టం చేశారని, ఈ 4 లేబర్ కోడ్లు కార్మికుల హక్కుల పాలిట ఉరితాడుగా మారతాయని విమర్శించారు. కార్మికులు కట్టు బానిసలుగా మారకముందే కార్మికులందరూ ఐక్యంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాజకీయ పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు మలకా రమణ, మెడిశెట్టి వెంకటరమణ, జి.రాజా, అజయ్‌కుమార్, భరత్, అప్పారావు, వర్మ, నరేష్, చరణ్, మహేష్, శివ, రవి, దుర్గమ్మ, అప్పారెడ్డి, గుబ్బల ఆదినారాయణ, ఆర్.రఘువులు, పి.సత్యనారాయణ, శ్రీనివాస్, వినోద్, వీరబాబు, వి.వి.రమణ, సాయి గణేష్, మడికి సత్యం, కె.వి.రామయ్య, ఎన్.అనిల్‌కుమార్, శ్రీనివాస్, బాలకృష్ణ, గురుమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే రౌతులపూడిలో 4 లేబర్ కోడ్‌ అమలును వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అమలు ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.శేషుబాబ్జీ పాల్గొని మాట్లాడారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.చంద్రావతి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బి.రత్నకుమారి, రాజేశ్వరి సత్యవాణి, అప్పలరాజు, పార్వతి పాల్గొన్నారు.

రౌతులపూడిలో ప్రతులను దహనం చేస్తున్న కార్మికులు

కౌలు రైతుకు మొండి చేయి

ప్రజాశక్తి - కాకినాడ

అన్నదాత సుఖీభవ పథకంలో కౌలు రైతులకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. గ్రామాల్లో కౌలు రైతులు ఎంతో ఆశతో అక్టోబర్ నెలలో కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద 10 వేలు వస్తాయని ఎదురు చూశారని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని కౌలు రైతులను పట్టించుకోకుండా పంటకు పెట్టుబడి సాయం భూస్వాములకు, భూ యజమానులకు వేయడం దారుణమన్నారు. రాజకీయ లబ్ధికోసం ఎన్నికలకు ముందు తప్పుడు వాగ్దానాలు చేసి కౌలు రైతులను నిలువునా మోసం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టపడి పంటలు పండించే రైతుల్ని, శ్రమ చేసి సంపద సృష్టించే శ్రామిక ప్రజల్ని పట్టించుకోకుండా వ్యవసాయాన్ని రాష్ట్ర అభివృద్ధికి ట్రిగ్గర్ పాయింట్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. కష్టం ఒకరిదయితే ఫలితం ఒకరిదిగా వ్యవసాయంలో చేస్తున్నారని, కౌలు రైతులను నిలువునా అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని అన్నారు. అధికారం రాకముందు కౌలు రైతులను పరామర్శలు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అధికారం చేపట్టాక కౌలు రైతులు అసలు గుర్తుకు రావడంలేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడం లేదని, శ్రమ చేసే వారికి కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు ఇవ్వడం లేదని, కేంద్రం ఇవ్వడం లేదు కాబట్టి రాష్ట్రం కూడా గుర్తించడం లేదని రాజశేఖర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో గాలి మేడలు కట్టడం మాని, మోకాలి లోతు మట్టిలో పంటలు పండించే కౌలు రైతులు, పేద రైతులను గుర్తించి తక్షణం అన్నదాత సుఖీభవ పెట్టుబడిసాయం రూ.20 వేలు వేయాలని, పంటనష్టం, పంటల బీమా కౌలు రైతులకే ఇవ్వాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి

ప్రజాశక్తి - తుని

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలోని జడ్‌పి హైస్కూల్లో భవన నిర్మాణ పనుల్లో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఉపాధ్యాయురాలు వెల్లి జోష్న మృతి చెందడం బాధాకరమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తునిలో నివాసముంటున్న ఉపాధ్యాయురాలు కుటుంబ సభ్యులను హోంమంత్రి శనివారం పరామర్శించారు. తొలుత ఉపాధ్యాయురాలు మృతదేహానికి నివాళులర్పించారు. మృతిరాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇప్పటికే ఆమె భర్త మృతి చెందారు. ప్రస్తుతం తల్లీ మృతి చెందడంతో ఆ ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారని కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రస్తుతం పిల్లలు ఉద్యోగానికి చిన్న వయసు కావడంతో, ఉద్యోగ అర్హత వయసు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు యనమల రాజేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ నార్ల భావనసుందరి, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబీకులతో మాట్లాడుతున్న మంత్రి వనిత

24 నుంచి రైతన్న మీకోసం

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 24 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకూ రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధికారులు ఆర్‌ఎస్‌కె స్థాయిలో ప్రతి రైతు ఇంటిని సందర్శిస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, దిగుబడులు, వారి అవసరతలను కల్టివేటర్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలు, ఇతరత్రా అంశాలను ఈ కార్యక్రమంలో వివరించాలన్నారు. పంచ సూత్రాలను సాగులో అమలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని సూచించారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక బృందాన్ని నియమించి ఇంటింటికీ వెళ్లి జియో-ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ సునీత

ఘనంగా డిగ్రీ కాలేజ్ ప్రెషర్స్ డే

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రెషర్స్ డే ఉత్సవాలను శనివారం సాయిబాబా మెట్ల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత మాటాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్నవిధాల విద్యా బోధనకు సంబంధించిన వనరులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రయాగమూర్తి ప్రగడ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఒలు కీలకం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఒల పాత్ర కీలకమని తహశీల్దార్ రామ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్ఒలు, విఆర్ఒలు, సచివాలయ సిబ్బందితో ఎన్నికల ప్రక్రియపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్ జాబితా నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులు, చిరునామా మార్పులు తప్పులు సరిదిద్దడం, ఇంటింటా సర్వేపై సమీక్షించారు. ఓటరు సందేహాలను నివృత్తి చేయాలని, తద్వారా ఓటర్ల జాబితా తయారు చేయాలని ఆయన తహశీల్దార్ సూచించారు. ఈ సమావేశంలో డిటి సౌజన్య, ఆర్ఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యాన కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక స్థానిక అక్షర జూనియర్ కళాశాలలో వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వైసిసి రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రయివేటీకరణ దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భవిష్యత్‌లో డాక్టర్ కావాలనే పేద విద్యార్థుల కల కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం వైసిపి తన పోరాటాన్ని సాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర కళాశాల ప్రిన్సిపల్ నీలం చక్రధర్, విద్యార్థులు, వైసిపి నాయకులు చెరుకూరి జయరాజ్, నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, పాల్గొన్నారు.

సంతకాలు చేస్తున్న విద్యార్థినులు

వల్లభునికి రూ.2.12 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.2,12,802 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,32,900, అన్నదాన విరాళాలు ద్వారా రూ.48,762, కేశఖండన ద్వారా రూ.9,560, తులాభారం ద్వారా రూ.250, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.21,330 వెరసి రూ.2,12,802 ఆదాయం సమకూరిందని వెల్లడించారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ధర్మకర్తల మండలి చైర్మన్ మొయిళ్ళ సంధ్య, సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

భోజనాలు స్వీకరిస్తున్న యాత్రికులు

పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ కెటి.సుధాకర్ అన్నారు. శనివారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. పర్లోపేటలోని సగిరిగేషన్ ప్లాంటును, అనంతరం డంపింగ్ యార్డ్‌ను ఆయన సందర్శించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న సేంద్రియ ఎరువును త్వరితగతిన తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎరువు తరలింపు వేగం పెరిగితే కొత్త చెత్తను డంప్ చేసేందుకు యార్డ్‌లో తగిన స్థలం లభిస్తుందని ఆయన తెలిపారు. సంజయ్ నగర్ నుంచి పాత పోర్ట్ రైల్వే స్టేషన్ వరకు రహదారి నిర్మాణం మరో వారం రోజుల్లో ప్రారంభం కానుండటంతో చెత్త డంపింగ్ కోసం ప్రత్యామ్నాయ ప్రదేశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాజా ట్యాంక్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. నిర్వాహణ పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో శానిటేషన్ సూపర్‌వైజర్ రాంబాబు, డిఇ ఆదినారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కంపోస్ట్ యార్డును పరిశీలిస్తున్న కమిషనర్

కార్టూ'నిజం'



పేదల సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం

ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తుందని ఎంఎల్‌ఎ నిమ్మకా యల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. శనివారం స్థానిక రైతు భవన్‌లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో 154 మంది లబ్ధిదారులకు హౌసింగ్ రుణ అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరాలు, అర్హతల మేరకు పేదల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ నిరుపేదలకు సొంతంటిని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత నిమ్మకాయల రంగనాగ్, కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్ మోహన్, యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, అడబాల కుమార స్వామి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అందుగుల మణికుమారి, నాయకులు బలుసు వాసు, అందుగుల జార్జిచక్రవర్తి, దొమ్మేటి శ్రీనివాస్, మంచెం సాయి బాబు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం వెలమ కల్యాణ మండపంలో గృహ రుణాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, హౌసింగ్ ఎఇ ఒ.శ్రీనివాస్, వర్క్ఇన్స్పెక్టర్ జి.లక్ష్మీశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామర్లకోటలో రుణ మంజూరు పత్రాలు అందిస్తున్న చినరాజప్ప

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ

బుచ్చి సీతయ్యమ్మ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - శంఖవరం, పెద్దాపురం

రాజా వత్సవాయి మహారాణి బుచ్చి సీతయ్యమ్మ సేవలు మరువలేనివని ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. శనివారం కత్తిపూడి మహారాణి సత్రంలో సీతయ్యమ్మ 190 వర్ధంతిని నిర్వహించారు. సత్రం చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొని మాట్లాడారు. మహారాణి సీతయ్యమ్మ మృతి చెంది ఏండ్లు గడిచిన ఆమెను ప్రజలు మరచిపోలేదంటే ఆమె చేసిన సేవలు అంతటి ఘనమైనవని అన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. తొలుత పాలకవర్గ సభ్యులను ఆమె సత్కరించారు. ఈ కార్యక్రమం లో సత్రం ఇఒ వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురంలో జరిగిన వర్ధింతి కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ఎం.శ్రీనివాస, టి.రాజు, ఆర్.సత్యనారయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

జనసేన పార్టీ కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకురాలు బార్లపూడి క్రాంతి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాలతో ఇంటికే పరిమితమైన మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన వజ్రంగి సింగరాజు, బోరా సత్తిబాబు కుటుంబాలను ఆమె శనివారం పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ, నాయకలు సూర్యుడి సురేష్, దొడ్డి శ్రీనివాస్, సాల వీరబాబు, ఎ.సుధాకర్, ఎస్.నాని పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శిస్తున్న బార్లపూడి క్రాంతి

కొండ దిగని కూరగాయలు



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కార్తీక మాసం చివరిలోనూ కూరగాయల ధరలు కొండ దిగనంటున్నాయి. నెల రోజులుగా కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విదితమే. టమోటా రూ.50 చొప్పున, కిలో మిర్చి రూ.80 చొప్పున కొనుగోలుదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.80 మార్కు దిగిరానంటున్నాయి. ఉల్లి ధరలు కేజీ రూ.50కి చేరాయి. టమోటా, ఉల్లిపాయలు ఈ రెండింటిలో ఏది ధర పెరిగినా వంట గదిలో రోజు గడవటం కష్టమే. అటువంటి ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటుతుంటే సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ఇక ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు నింగిని తాకుతున్నాయి. మరోవైపు గుడ్డు ధరలు సైతం కూరగాయల ధరలతో పోటీ పడుతున్నాయి. రిటైల్ ధర ఒక్కంటికి రూ.8 చేరింది. దీంతో కొనుగోలుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అదే విధంగా పప్పుల ధరలు సైతం నింగిని తాకుతున్నాయి. ఇంకోవైపు నూనెల ధరలు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ధరలు నియంత్రణకు చర్యలు చేపట్టకపోతే ప్రజాగ్రహానికి గురికాకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రహసనంలా ధాన్యం కొనుగోలు

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రహసనంలా మారింది. ప్రతి సీజన్‌లోనూ పాలనా యంత్రాంగం చిత్తశుద్ధి లోపించి రైతులను నట్టేట ముంచుతోంది. ఈ ఏడాదీ నత్తనడక కొనుగోలు జరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇప్పటి వరకూ 45 శాతం కోతలు పూర్తయినా ప్రభుత్వ కొనుగోలు లక్ష్యానికి పొంతనే లేదు. మరోవైపు మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా గాలిలో తేమశాతం పెరిగింది. దీంతో ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాల్లో తేమ శాతం నిబంధనలు ప్రధాన అడ్డంకిగా మారినట్లు రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో 75 కేజీల బస్తాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1630 కాగా రూ.1300 నుంచి రూ.1500 చొప్పున దళారులకు విక్రయిస్తున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులకు మద్దతు ధర లభించడంలేదు.

పెరుగుతున్న చలి పులి

రోజు రోజుకి చలి తీవ్రత పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుంచి 22 డిగ్రీల సెల్సియస్ మధ్యలో నమోదవుతోంది. 15 రోజుల క్రితం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల వరకు ఉండగా, వారం రోజుల్లో గణనీయంగా పడిపోయాయి. మరో వైపు ఉదయం వేళల్లో పొగ మంచు కమ్మేస్తోంది. దీంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా నవంబరు మొదటి వారం నుంచే చలి పెరుగుతుంది. గడిచిన నెల రోజులల క్రమ క్రమంగా తీవ్రత పెరిగింది. సాయంత్రం వేళల్లో చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో శ్వాసకోస వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగడంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో ఒపిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

ఉద్యోగ కార్మిక సంఘాలు భగ్గు

కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్లపై ఉద్యోగ, కార్మిక సంఘాలు భగ్గుమన్నాయి. ఉద్యోగ, కార్మిక సంఘాలు దశాబ్దాల కాలం నిర్వహించిన పోరాటాల నేపథ్యంలో అనేక కార్మిక చట్టాలను రూపొందించిన విషయం విదితమే. అయితే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బహుళ జాతి సంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా ఈ చట్టాలను రూపొందించేందుకు కార్యాచరణ చేపట్టింది. దీనికి వ్యతిరేకంగా కార్మికులు నిరసనలు, సమ్మెల ద్వారా అనేకసార్లు ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా బిజెపి ప్రభుత్వం మార్పు చేసింది. ఈ చర్యలకు వ్యతిరేకంగా వారాంతంలో నిర్వహించిన ఆందోళనలలో ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు.

గర్భిణి మృతిపై చర్యలకు ఆదేశం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గాడిమొగ పంచాయతీ చినవలసల గ్రామానికి చెందిన గర్భిణి పెసింగి మల్లేశ్వరి (31) మృతితో గ్రామంలో విషాదం నెలకుంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసి బాధ్యులపై చర్యలకు ఆదేశించారు. గాడిమొగ పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది పర్యవేక్షణలో ఉన్న గర్భిణీ పెసింగి మల్లేశ్వరి(31) బిపి, షుగర్ ఆరోగ్య పరీక్షల కోసం ఈ నెల 14వ తేదీన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. ఈ నెల 20వ తేదీన ఆమెకు సరియైన వైద్యం

విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులు

అందకపోవడంతో మృతి చెందింది. దీంతో బంధువులు ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటన ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని సిఐ పి.విజయశంకర్ అన్నారు. శనివారం మండలంలోని దివిలి గ్రామంలోని బివిఎస్ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ మొయిళ్ళ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, దుష్ఫలితాలు వంటి వాటిపై వివరించారు. అలాగే


అవగాహన కల్పిస్తున్న సిఐ విజయశంకర్

బాలికలకు గుడ్ టచ్, బాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మొయిళ్ల నూకరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

జిల్లా కోర్టు ఆవరణలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి శనివారం జిల్లా కోర్టు ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకోవాలని, వివిధ విషయాల్లో పరిజ్ఞానం సంపాదించాలని సూచించారు. పిల్లల అమాయకత్వాన్ని దుర్వినియోగం చేస్తూ కొందరు అఘాయిత్యాలు, అక్రమ పనులలోకి దించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇటువంటి సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పిల్లల కోసం నల్సా హెల్ప్‌లైన్ 15100 గురించి తెలిపారు. పిల్లలకు స్నేహ పూర్వక చట్టపరమైన సేవలు 2024 పథకం ద్వారా జిల్లా న్యాయ

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

సేవాధికార సంస్థ అందిస్తున్న న్యాయ సేవలను వివరించారు. పిల్లలకు ఎటువంటి న్యాయసంబంధ సమస్యలు వచ్చినా జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు.

బూటకపు ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేసింది. శనివారం రాజమహేంద్రవరంలోని గోకవరం బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద న్యూడెమోక్రసీ, బిఎస్‌పి, ఎపిసిఎల్‌సి, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పల్ల వెంకట నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండవ దుర్గాప్రసాద్, ఎపిసిఎల్‌సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ, బిఎస్‌పి రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జ్, న్యాయవాది ఇసుకపట్ల రాంబాబు మాట్లాడారు. ఈ నెల 18, 19 తేదీలలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం అడవుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర నాయకులు హిడ్మాతోపాటు, ఆయన సహచరి రాజే, మరో పదకొండు మందిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాల్చి చంపి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించడం దారుణమన్నారు. దేశంలో, రాష్ట్రంలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లు అన్నింటిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అడవుల నుంచి ఆదివాసీలను గెంటివేసే అన్ని రకాల చర్యలను వెంటనే ఆపాలన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

రాజ్యాంగంలో హక్కులను ప్రజలకు అందించాల్సిన వారే ఈ దేశ ఆదివాసీలను, మూలవాసీలను, పేద దళిత వర్గాలను ఎన్‌కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నాయని అన్నారు. ఆదివాసి హక్కుల చట్టాలను అన్నింటిని అమలు చేయాలని, పోలీసులు అదుపులో ఉన్న మావోయిస్టులను, ఆదివాసీలను కోర్టులో వెంటనే హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలందరికీ హక్కులు సమానమేనని, వాటిని కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులకు ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జనపల్లి సత్తిబాబు, ఎం.యేసు, ఎస్‌కె.మస్తాన్, ఎం.మల్లిక, కోణాల లాజర్, మంగాదేవి, నక్క వెంకటరత్నం నాగేశ్వరరావు, బాలరాజు పాల్గొన్నారు.

మహిళలకు వివిధ రకాల పోటీలు

ప్రజాశక్తి - యానాం

జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. శనివారం స్థానిక మున్సిపల్ మార్కెట్లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు పాల్గొని ముగ్గులు, రన్నింగ్, త్రో బాల్, లెవెల్ అండ్ స్పూన్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 24న నిర్వహించే జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సూరంపూడి రాజేంద్ర తెలిపారు.

ముగ్గులు వేస్తున్న మహిళ

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ముమ్మిడివరం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిడిపిఒ ఎం.నిహారిక అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, అలర్ట్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అలర్ట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన సిడిపిఒ నిహారిక మాట్లాడుతూ రాజ్యాంగంలో బాలలకు అనేక ప్రత్యేక చట్టాలను రూపొందించారని అన్నారు. వాటి పరి రక్షణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. మరో అతిథి ఎంపిడిఒ జెఎల్‌ఎన్.దీక్షితులు మాట్లాడుతూ బాలలను హక్కులు సక్రమంగా అమలైనప్పుడే, వారి జీవితాల్లో పురోగతి సాకారమౌతుందన్నారు. ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ మాట్లాడుతూ పోక్సో చట్టం, చైల్డ్ లైన్ 1098, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి చట్టాలపై వివరిస్తు సోషల్ మీడియా ద్వారా పరిచయ వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలర్ట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ సంస్థ వంద రోజులు కార్యాచరణ ద్వారా బాల్యవివాహాలు, బాల కార్మిక నిర్మూలన, బాలల అక్రమ రవాణా వంటి అభివృద్ధి నిరోధక కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఎపిటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని పైడిమెట్ట పాఠశాలలో శనివారం ఎపిటిఎఫ్ మండల శాఖ సాధారణ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా జిల్లా శాఖ అధ్యక్షుడు దున్నా దుర్గారావు వ్యవహరించారు. నూతన కార్యవర్గంతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల పరిశీలకులుగా మండల శాఖ అధ్యక్షుడు పి.రఘువీర శాస్త్రి, నాని వ్యవహరించారు. మండల శాఖ నూతన గౌరవాధ్యక్షునిగా వై.శంకరం, అధ్యక్షునిగా కె.ప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా రాజారత్నం, శాంతకుమారి, కనకదుర్గ, ప్రధాన కార్యదర్శిగా ఎం.శోభన్‌బాబు, కార్యదర్శులుగా రాజు, రమాదేవి, మంజు, భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మూర్తి, రామ్మోహనరావు, సుభాషిణి, కృష్ణ, పద్మశ్రీమణి, ఆడిట్ కమిటీ సభ్యులుగా శేషబాయమ్మ, మధులత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పెరవలి

పెరవలిలోని ఇందిరమ్మ కాలనీలో డ్రెయినేజీ నిర్మాణ పనులకు శనివారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు పిప్పర రవి మాట్లాడుతూ పెరవలి మండలాభివృద్ధిలో దూసుకెళుతోందన్నారు. ఒక పక్క సిసి రోడ్లు, మరో పక్క డ్రెయినేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలుకు అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గంగోలు సీతమ్మ జోసెఫ్, సలాది కృష్ణమూర్తి, మానికిరెడ్డి మురళీకృష్ణ, వీరవల్లి శ్రీను, ఎంపిటిసి రాపాక ప్రమీల, రాపాక శేఖర్, మారిశెట్టి రాంబాబు, నాగిరెడ్డి నాగేశ్వరరావు, సలాది శ్రీహరి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.10 లక్షల మోసం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అటవీ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ కొద్దరు వ్యక్తులు తన నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి స్వాహా చేశారని రామచంద్రపురానికి చెందిన సింగిడి బేబీ శనివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..చెల్లూరుకి చెందిన కత్తెర విజయ, యనమదల గ్రామానికి చెందిన ముమ్మిడివరపు చిన్నచౌదరి, దువ్వారపు వెంకట శివకుమార్‌లు తనకు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి దఫదఫాలుగా రూ.10 లక్షలు తీసుకున్నారు అన్నారు. ఉద్యోగం పేరుతో తనను హైదరాబాద్‌కు తీసుకెళ్లారని వివరించారు. ఎంతకీ తనకు ఉద్యోగం ఇప్పించక పోవడంతో తన డబ్బులు ఇవ్వమని ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల సెటిల్మెంట్ పేరుతో పిలిచి బెదిరించారన్నారు. వారివల్ల తనతోపాటు, నా కుటుంబానికి ప్రాణహాని ఉందన్నారు. దీనిపై విచారణ చేసి తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. పోలీసులు విచారణ చేస్తే బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు.

రౌడీ షీటర్ల బైండోవర్

ప్రజాశక్తి - జగ్గంపేట, గండేపల్లి

జగ్గంపేట మండలంలో 12 మంది రౌడీ షీటర్లపై శనివారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. స్థానిక పోలీసు స్టేషన్లో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎటువంటి గొడవలకు, భౌతిక దాడులకు పాల్పడరాదని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపర్చారు. సత్ప్రవర్తన కోసం వారిని ఆరు నెలలు బైండ్ ఓవర్ చేసినట్లు కిర్లంపూడి ఎస్‌ఐ జి.సతీష్ తెలిపారు. అలాగే గండేపల్లి మండలంలో గతంలో వివిధ కొట్లాటలకు దిగిన నలుగురిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ శ్రీనివాస్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ యువి.శివనాగబాబు తెలిపారు. ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు బైండ్ ఓవర్ చేయటం జరిగిందన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - నల్లజర్ల

జైల్లో ఉన్నప్పుడు పరిచయాలతో బృందంగా ఏర్పడి పలు రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్‌కు చెందిన దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. కొవ్వూరు డిఎస్‌పి డి.దేవకుమార్ శనివారం సమావేశంలోవెల్లడించిన వివరాలివి. గత సెప్టెంబర్ 24న నల్లజర్లలో నక్కా వారి వీధిలో ఒక ఇంటి తలుపులు బద్దల కొట్టి ఇంటిలోకి ప్రవేశించి ఇంటిలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలిని కొట్టి బెదిరించి ఆమె శరీరంపై ఉన్న బంగారు వస్తువులను బలవంతంగా లాక్కున్నారు. బయట ఉన్న ఒక బైకును అపహరించి వెళ్లిపోయారు. దీనిపై డిఎస్‌పి దేవకుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక టీములు ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్రకాశరావు పాలెం వెళ్లే రోడ్డులో పోలవరం కాలువ గట్టు దగ్గర అనుమానాస్పదంగా సంచరిస్తున్న నెల్లూరుకు చెందిన షేక్ పక్రుద్దీన్, మధ్యప్రదేశ్‌కు చెందిన మరో ఐదుగురిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. పకద్దీన్ చోరీలకు అనువుగా ఇళ్ల ఇళ్లు, షాపులను గుర్తించి మధ్యప్రదేశ్ గ్యాంగును పిలిపించి చోరీలు చేయిస్తున్నట్టు డిఎస్‌పి వెల్లడించారు. వీరి వద్ద నుంచి నగదు, అపహరించిన బైకులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గోకవరం

తిరుమలాయపాలెం గ్రామ శివారు, కాలువ గట్టుపై సారా కాస్తున్నట్టు అందిన సమాచారం మేరకు పోలీసులు శనివారం సారా బట్టీపై దాడి చేశారు. అదే గ్రామానికి చెందిన బోయిడి వీరబాబును అరెస్టు చేసి, 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్టు ఎస్‌ఐ వివిఎన్‌వి.పవన్ కుమార్ తెలిపారు. అనంతరం అతనిని రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం కోర్టుకు తరలించినట్టు తెలిపారు.

ఎఎంసి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎఎంసి నాలుగో సర్వ సభ్య సమావేశం ఛైర్‌పర్సన్ అధికారి జయ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎఎంసి కార్యాలయానికి నూతన భవనం ఆమోదం గురించి ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు కృషి చేస్తున్న విషయాన్ని తెలియజేశారు. వైస్ ఛైర్మన్ పరమట చిట్టిబాబు మాట్లాడుతూ ఇటీవల చెక్ పోస్టులు తనిఖీ చేసినట్లు, అక్కడ జరుగుతున్న విషయాలను ఛైర్‌పర్సన, కమిటీ సభ్యులకు తెలియజేశారు. కార్యదర్శి సవరపు మోహనరావు మాట్లాడుతూ గత రెండు నెలల పన్ను వసూలు, ఖర్చులు వివరాలు కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన సందేహాలకు ఛైర్మన్, కార్యదర్శులు నివృత్తి చెశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

ప్రజాశక్తి - అయినవిల్లి

ముక్తేశ్వరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్ లో విద్యార్థులే పాఠశాల విద్యార్థి నాయకున్ని ఓటు వేసి ఎన్నుకున్నారు. విద్యార్థులచే నామినేషన్లు స్వీకరణ, ఉపసంహరణ, ప్రచారం ,గుర్తుల కేటాయింపు, పోలింగ్ సిబ్బంది నియామకం వారి విధులు బాధ్యతలు గురించి తెలియజేసి విద్యార్థులందరూ ఓటింగ్ లో పాల్గొన్నారు. కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారిగా ఎంఇఒ పెచ్చెట్టి శ్రీనివాసు, పరిశీలకులుగా హెచ్‌ఎం నిమ్మకాయల గణేశ్వరరావు వ్యవహరించారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - అంబాజీపేట

పేద విద్యార్థులకు వైద్యం, విద్య అందించాలనే సదాశయంతో నిర్మించినటు వంటి వైద్య కళాశాలలు ప్రయివేటీకరణను ఆపాలంటూ వైసిపి మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో వైసిపి కోటి సంతకాల సేకరణలో భాగంగా శనివారం విద్యార్థులు సంతకాలు చేశారు. రీజనల్ కో ఆర్డినేటర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్న వరపు శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలిసి విద్యా సంస్థల విద్యార్థుల నుంచి కోటి సంత కాలు కార్యక్రమం చేపట్టారు. పుల్లేటికుర్రు కళాశాల, మాచవరం ఎస్‌ఎన్‌ఎం కళాశాల, గంగలకురు హైస్కూళ్లలో సంతకాలు సేకరిం చారు.

రైతన్న మీకోసం కార్యక్రమంపై సమీక్ష

ప్రజాశక్తి - జగ్గంపేట

అధికారులతో సమీక్షిస్తున్న ఎంఎల్‌ఎ నెహ్రూ

ఈ నెల 24 నుంచి జరగనున్న రైతన్న నీకోసం కార్యక్రమం నిర్వాహణపై వ్యవసాయ శాఖ అధికారులతో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను రైతులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, జగ్గంపేట, పెద్దాపురం, కోరుకొండ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్, దైవకుమార్, శశిబిందు, వ్యవసాయ శాఖ ఎఒలు ఎస్.నరసింహ, శ్రీలక్ష్మి, సుధామాధురి, రాజేశ్వరి, ఉద్యాన శాఖ అధికారి శ్రీవల్లి పాల్గొన్నారు.

బచ్చు పాఠశాలలో నో బ్యాగ్ డే

ప్రజాశక్తి - సామర్లకోట

నో బ్యాగ్ డేలో హెచ్‌ఎం, విద్యార్థులు

స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నైపుణ్యత, సృజనాత్మక ఉట్టి పడేలా డ్రాయింగ్, అల్లికలతో అందమైన వస్తువుల తయారీ, మైండ్ గేమ్ వంటివి నిర్వహించి, బహుమతులు అందజేశారు. నెలలో ఒక శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం సాయి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక పనిముట్లను వినియోగించాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

అవగాహన కల్పిస్తున్న రాజేంద్రప్రసాద్‌బాబు

రైతులు సాంకేతికత పనిముట్లను వినియోగించాలని జిల్లా పట్టు పరిశ్రమ అధికారి రాజేంద్రప్రసాద్‌బాబు సూచించారు. శనివారం మండలంలోని చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రం వద్ద పట్టు రైతులకు ఉపయోగపడే సాంకేతిక పనిముట్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోటవేటర్ బ్రష్ కట్టర్, బ్యాటరీస్ స్ప్రేయర్‌పై రైతులకు డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఒ గీతరాణి, ఎఎస్‌ఒ కె.సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ప్రపంచ మత్స్య దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

సైంటిస్టును సత్కరిస్తున్న ఆదిత్య ప్రతినిధులు

ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిఎఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కె.శ్యామల పాల్గొని 'ఆక్వాకల్చర్‌లో ఆప్టిమల్ వాటర్ క్వాలిటీ పారామీటర్స్' అనే అంశంపై వివరించారు. ఫిషరీస్, ఆక్వాకల్చర్ విభాగాధిపతి డాక్టర్ కెఎన్.మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ అభినందించారు.

మహారాజశ్రీ జిల్లా కుటుంబ న్యాయస్థానము మరియు V అదనపు జిల్లా కోర్టు, విశాఖపట్నం వారి కోర్టులో

సదరు: **F.C.O.P. 818/2014**

జి. వెంకటలక్ష్మి వగైరాలు ...పిటీషనర్లు

మరియు

జి.వి.వి. సుబ్రహ్మణ్యం ...రెస్పాండెంటు

టు

రెస్పాండెంటు:

గొల్లపల్లి వీర వెంకట సుబ్రహ్మణ్యం, S/o. లేటు జి. చిన్నారావు @ అచ్చారావు, జగ్గి చెరువు, 3వ లైను, రాజీవ్ గృహాలు వెనుక, పిఠాపురం-533450

నోటీసు

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్లు మనోవర్తి కోరుతూ పై కోర్టులో మీపై పై నెంబరు గల కేసు దాఖలు చేయడమైనది. పై నెంబరు గల కేసులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను, మీరు నోటీసు తీసుకోకుండా కాలయాపన చేయుట వలన పైకోర్టువారు నోటీసు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు వేసియున్నారు. కావున మీరు **తేది. 12-12-2025**న స్వయంగాగానీ, మీ తరుపు వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో **ఉదయం 10.30 గం॥లకు** హజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియజేసు కొనవలెను. లేనిపక్షంలో పైనెంబరు గల కేసు మీ పరోక్షంలో తీర్మాణింతురని తెలియజేయడమైనది.

V.V. RAVI PRASAD & J.V. RAMA KRISHNA, Advocates
55-47-3/B, Narasimhanagar, Visakhapatnam.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE: KAKINADA

E.P. 16/2025 in O.S. 104/2023

Between:

కర్రి వెంకట మధుసూధన రెడ్డి ...పిటీషనర్/DHr

and

చిట్టా చక్రమ్మ

W/o.చిట్టా వెంకటరావు, వయస్సు 60 సం॥లు, డోర్.నెం.7-187, కొత్తపేట, గొల్లప్రోలు, గొల్లప్రోలు మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పూర్వం తూర్పు గోదావరి జిల్లా. ...రెస్పాండెంట్/JDr

శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై డిక్రీ అమలు దావాలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ అమలు జరిగియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది.19-12-2025వ** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆరోజున **ఉదయం గం.10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

కె. లక్ష్మీనారాయణ, అడ్వకేట్
కాకినాడ. సెల్ : 95505 46466

IN THE COURT OF THE 6th ADDL.DIST.JUDGE.KAKINADA

E.P.No.35/2025 IN O.S.No.99/2009

Between:-

Lokareddi Padamavathi Rep.by GPA Holder, Bejawada, Seetharamaswamy **...D.Hr/Plaintiff**

And

Pilli Thrimurthula Satyanarayana, **...J.Dr./Defendant**

To.

Pilli Thrimurthula Satyanarayana, S/o.Subbanna, Aged 55yrs, Business, D.No.11-1-10, Prakasam Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు కేసులో మీ కెన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం **ది.04-12-2025 ఉదయం గం॥10.30ని॥లకు** వాయిదా వేసినారు. వాయిదాకు మీరు హాజరు కానిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియచేయడమైనది.

(By Order of the Hon'ble Court)

A.V.CH.S.S.Murthy
Smt. A.Satyavathi
A.Sidhvi Ramana Kashyap
Advocates
D.No.67-3-13/A,Ashok Nagar
Kakinada , Cell.9848338335

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా

Creditor I.P. No. 27/2025

Between:

M/s. Vaarahi Infra, a registered Partnership Firm No. 38/2024, represented by its Managing Partner, Yerramsetti Nallabbai, S/o. Seetha Ramulu (late), aged 49 years, having its office at 86-2-21/C5, KVNR Plaza, Sangeetha Venkata Reddy Street, J.N.Road, Rajamahendravaram ***...Petitioner***

AND

1) M/s. Aravindha Steels, represented by its Proprietor Penugonda Srinivas, S/o. Bapanayya, aged 46 years, having its office at D.No. 13-1-48, Venkatagiri-1, Hukumpeta, Rajamahendravaram

2) Penugonda Srinivas, S/o. Bapanayya, aged 46 years, Proprietor of M/s. Aravindha Steels, resident of D.No. 13-2-13, Kotilingalapeta, Rajamahendravaram

3) Sathi Buli Surya Srinivasa Reddy, S/o. Nagi Reddy, aged 46 years, resident of 6-44, Chintala Thota, Arthamuru, Mandapeta Mandal, Dr. B.R.Ambedkar Konaseema District.

...1, 2, 3 Respondents

పై గ్రంధములో పిటీషనర్, 2వ రెస్పాండెంటు 3 రెస్పాండెంటు కు వ్రాసి ఇచ్చిన క్రయ దస్తావేజు నెం. 4321/2025, Dt. 26-06-2025, SRO, కడియం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన సదరు దస్తావేజు చెల్లదని మరియు 2వ రెస్పాండెంటును ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని పిటిషనర్ పై కోర్టులో గ్రంధము దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా పై గ్రంధములో ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 28-11-2025వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనిచో కోర్టు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.

(By Order of Court)

ఎ.ఎల్.వి.కె.ఎల్.ప్రసాద్ (లక్ష్మణ్)
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
22-11-25 సెల్: 9848338421

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : కాకినాడ

I.A.361/2023, I.A.No.362/2023 in O.S.30/2023

Between:

మద్దుకూరి దేవివరలక్ష్మి ..పిటీషనర్ / ప్లెయిన్‌టిఫ్

మరియు

నెక్కంటి శ్రీనివాస్‌రావు, వగైరాలు ...రెస్పాండెంట్లు / డిఫెండెంట్లు

R_1/D_1 : నెక్కంటి శ్రీనివాస్‌రావు, S/o.వెంకట నారాయణ, డోర్.నెం.70-17-25/2f, ఫ్లాట్ నెం.62, కాపు కళ్యణ మండపం దగ్గర, ఆర్.ఆర్.నగర్ రోడ్ నెం.2, కాకినాడ.

R_2/D_2 : నెక్కంటి శ్రీలక్ష్మి, W/o. శ్రీనివాస్‌రావు, డోర్.నెం.70-17-25/2f, ఫ్లాట్ నెం.62, కాపుకళ్యణ మండపం దగ్గర, ఆర్.ఆర్.నగర్ రోడ్ నెం.2, కాకినాడ.

R_3/D_3 : తాళ్ళూరి (నెక్కంటి) దివ్య శైని, W/o. శ్రీకాంత్, సాయి కళ్యాన్నుల్లిమ, ఫ్లాట్ నెం.801, E-బ్లాక్, రచనహల్లి, మెయిన్‌రోడ్, బెంగుళూరు పిన్-560045, కర్ణాటక స్టేట్.

పైన తెలిపిన I.A.No.361/2023 లో టెంపరరీ ఇంజక్షన్ పిటీషన్‌లోనూ, I.A.No. 362/2023 లో రిప్రజెంటేటివ్ కెపాసిటీలో దావా దాఖలు చేయుటకు అనుమతి కోరుచున్న పిటీషన్‌లోనూ మరియు పై దావాలో మీరు రెస్పాండెంట్సు 1,2,3 / డిఫెండెంట్స్ 1,2,3 అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు మరియు సమన్లు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన పిటీషన్స్ మరియు దావా **ది.23-12-2025 తేదిన వాయిదా అయ్యివున్నది.** కావున పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం.10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషన్స్ మరియు దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడునని యు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
కాకినాడ. #12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
ది.22-11-2025 Cell: 9848314081

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కాకినాడ

I.A.357/2024, O.S.887/2021

Between:

పినిశెట్టి రవికుమార్, వగైరా ..పిటీషనర్స్ / ప్లెయిన్‌టిఫ్స్

మరియు

నల్లమిల్లి ఈశ్వరరెడ్డి, వగైరాలు ...రెస్పాండెంట్లు / డిఫెండెంట్లు

R_3 : నల్లమిల్లి యశ్వంత్‌రెడ్డి, S/o. వెంకట రామకృష్ణారెడ్డి, డోర్.నెం. 13-225, లక్ష్మీ నరసపురం, గొల్లలమామిడాడ గ్రామం చివరలో, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.

పైన తెలిపిన I.A.No.357/2024 లో, మిమ్మల్ని పార్టీగా చేర్చమనే పిటీషన్ లో మీరు 3వ రెస్పాండెంట్ అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన పిటీషన్ **ది. 24-12-2025వ సం॥ తేదీన వాయిదా అయ్యివున్నది.** కావున పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పైన తెలిపిన పిటీషన్ మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి,
కాకినాడ - 533001, Cell: 9848314081

IN THE COURT OF THE PRL.JR. CIVIL JUDGE. NIDADAVOLE

(In the court of the IV Addl.Jr.Civil Judge,Kakinada)

E.P.No. 14/2024 in O.S.No. 840/2022

Between:-

Nimmagadda Bala Murali Krishna **...D.Hr**

And

Muddana Jyothi Kiran **...J.Dr**

To

J.Dr. Muddanda Jyothi Kiran, W/o.Arun Kumar, aged 37yrs, Housewife, D.No.58-11-30/A, Bhupathivari Street, Valandhapeta, Jagannickpur, Kakinada

పై నెంబరు కేసులో మీ కెన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం **ది.12-12-2025** వాయిదా అయివున్నది. అట్లు మీరు హాజరు కానిచో, మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

(By Oder on the Hon'ble Court)

A.V.C.H.S.S.MURTHY
ELURI GOPALA KRISHNA
Advocates, Kakinada, Kovvuru
Cell.9848338335